క్లుప్తంగా

సచివాలయాల ద్వారా సమస్యల పరిష్కారం



మాట్లాడుతున్న ఎంపీటీసీ వెంకట్రామిరెడ్డి

ఎటపాక: గ్రామ సచివాలయాల ద్వారా ప్రజా సమస్యలు సత్వర పరిష్కారమవుతున్నాయని గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకట్రామిరెడ్డి తెలిపారు. మంగళవారం గుండాల సచివాలయంలో గ్రామ సభ నిర్వహించి, ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. ఇప్పటి వరకు పూర్తి చేసిన పలు అభివృద్ధి పనుల జమాఖర్చుల వివరాలు వెల్లడించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ గుండి సీతాలక్ష్మి పాల్గొన్నారు.

మహిళలకు పలు రంగాల్లో శిక్షణ



శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్లు అందజేస్తున్న రోటరీ క్లబ్ ప్రతినిధులు

అరకులోయ రూరల్: మహిళలకు వివిధ వృత్తుల్లో శిక్షణ ఇచ్చి, స్వయం ఉపాధి కల్పించేందుకు రోటరీ క్లబ్ కృషి చేస్తోందని క్లబ్ అధ్యక్షుడు డి.ఎం.రావు తెలిపారు. స్థానిక గిరిజన సంఘం కార్యాలయంలో విశాఖపట్నానికి చెందిన రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న 100 మంది మహిళలకు మంగళవారం సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలకు పలు రంగాల్లో శిక్షణ ఇస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో గిరి బాలనేస్తాం క్లబ్ జిల్లా కన్వీనర్ జయ, అశోక్, భాగ్యవతి,నిర్మల,వసంత, రాధిక,రామలక్ష్మి పాల్గొన్నారు.

పేదల ఆరోగ్య పరిరక్షణకు కృషి



బంగారంపేటలో మాట్లాడుతున్న ఎంపీపీ బడుగు రమేష్

కొయ్యూరు: పేదల ఆరోగ్య పరిరక్షణకు సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారని ఎంపీపీ బడుగు రమేష్ తెలిపారు. మండలంలోని బంగారంపేటలో మంగళవారం నిర్వహించిన గ్రామ సభలో ఆయన మాట్లాడారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 3,256 రకాల చికిత్సలను ఆరోగ్యశ్రీలో చేర్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ గాడి నాగమణి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు రేగటి ముసిలినాయుడు, జిల్లా పార్టీ కార్యదర్శి గాడి సత్యనారాయణ, సర్పంచ్‌లు సుర్ల చంద్రరావు(చందు), పొట్టిక శ్రీను, కోడా రాజు, కురుజు పెంటమ్మ, రావణాపల్లి ఎంపీటీసీ ఇరువాడ సత్యవేణి తదితరులు పాల్గొన్నారు.

ఈవోపీఆర్‌డీగా శివకుమార్



వై.రామవరం: మండల నూతన ఈవోపీఆర్‌డీగా డి.శివకుమార్ మంగళవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. ఆయన కృష్ణా జిల్లా కంకిపాడు నుంచి ఇక్కడకు బదిలీపై వచ్చారు. ఈసందర్భంగా స్థానిక మండలపరిషత్ కార్యాలయ సిబ్బందితో సమావేశమై మాట్లాడారు. అందరూ కలసి పనిచేసి, మండల అభివృద్ధికి కృషి చేద్దామని తెలిపారు.

మహిళలకు చీరల పంపిణీ



చీరలు పంపిణీ చేస్తున్న సీతారామన్నదొర

అరకులోయ రూరల్: మండలంలోని సుంకరమెట్ట పంచాయతీ బెడగూడలో 30 మంది పేద మహిళలకు ఆదివాసీ పరిరక్షణ సమితి కన్వీనర్ సీతారామన్నదొర(ఢిల్లీబాబు) మంగళవారం చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా కమిటీ సభ్యుడు కొర్రా గాసి తదితరులు పాల్గొన్నారు.



పర్రెడలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో రోగులను పరీక్షిస్తున్న వైద్యాధికారి



వైద్య పరీక్షలు చేయించుకుంటున్న రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ శతక బుల్లిబాబు



జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ అనూషదేవి, జెడ్పీటీసీ పోతురాజుబాలయ్య



వైద్యపరీక్షలను పరిశీలిస్తున్న ఎంపీడీవో సీతయ్య, ఎంపీపీ రమేష్

ప్రజారోగ్యానికి సీఎం జగన్ అధిక ప్రాధాన్యం

పాడేరు రూరల్ : ప్రజా ఆరోగ్యానికి సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని గిరిజనులు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ శతక బుల్లిబాబు తెలిపారు. సలుగు పంచాయతీ కేంద్రంలో మంగళవారం నిర్వహించిన జగనన్నఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి, మాట్లాడారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక గిరిజనుల ఆరోగ్య పరిరక్షణ కోసం రాష్ట్రప్రభుత్వం కృషిచేస్తోందన్నారు. ఈ శిబిరంలో సుమారు 20గ్రామాల ప్రజలు వైద్య పరీక్షలు చేయించుకున్నారు. సర్పంచ్ గెమ్మెలి అప్పలకొండ, ఎంపీటీసీ సభ్యురాలు చిప్పాడ మీడ, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు సీదరి రాంబాబు, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సీదరి మంగ్లన్నదొర, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు వనుగు బసవన్నదొర, పార్టీ జిల్లా కార్యదర్శి సిరగం దశమూర్తి,పార్టీ మాజీ మండల అధ్యక్షుడు కూడా సింహాచలం పాల్గొన్నారు.

పెదబయలు: ప్రజారోగ్య పరిరక్షణే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను నిర్వహిస్తోందని జెడ్పీటీసీ కూడ బొంజుబాబు తెలిపారు. రూడకోట పీహెచ్‌సీ పరిధిలోని పర్రెడ విలేజ్ హెల్త్ క్లినిక్ పరిధిలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎంపీడీవో పూర్ణయ్య మాట్లాడు తూ ఈ శిబిరంలో 364 మంది వైద్యసేవలు పొందినట్టు చెప్పారు.వైద్యులు కిశోర్, సత్యారావు,ఈవోఆర్‌డీ నర్సింగరావు, ఎంఈవో పుష్ప, ఆర్‌ఐ సింహాచలం, పర్రెడ, రూడకోట సర్పంచ్‌లు చెండా రవిశంకర్, కాతారి సురేష్ కుమార్,మాజీ సర్పంచ్ పాంగి సింహాచలం, పంచాయతీ కార్యదర్శి లలితకుమారి పాల్గొన్నారు.

అనంతగిరి: మండలంలోని కొండిబ పంచాయతీ కేంద్రంలో మంగళవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎంపీపీ శెట్టినీలవేణి ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. పేద ప్రజలు ఆరోగ్యానికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అధిక ప్రాధాన్యతనిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పున్నమ్మ, అనంతగిరి పీహెచ్‌సీ వైద్యాధికారి జ్ఞానేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

కొయ్యూరు: అంతాడలో నిర్వహించిన వైద్య శిబిరానికి అనూహ్య స్పందన వచ్చింది. 350 మందికి ఈ శిబిరంలో వైద్యపరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. ఎంపీడీవో లాలం సీత య్య, ఎంపీపీ బడుగు రమేష్ శిబిరాన్ని పరిశీలించా రు. కేజీహెచ్ వైద్యులు డి.నాగ శ్వేత, సాయికృష్ణ, డౌనూరు వైద్యులు వరప్రసాద్, రాజేంద్రపాలెం వై ద్యులు మనోజ్ఞ ,సీహెచ్‌వో ప్రశాంత్, సహాయ మలేరి యా అధికారి సత్యనారాయణ, సబ్‌యూనిట్ అధికారి నీలకంఠంనాయుడు,సిబ్బంది రాజేశ్వరి, చిట్టిబాబు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎస్టీ కమిషన్ సభ్యుడు చిచ్చడి మురళి

చింతపల్లిరూరల్: మండంలోని పెదబరడ పంచాయతీలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఎంపీపీ కోరాబు అనూషదేవి, జెడ్పీటీసీ పోతురాజు బాలయ్య మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. డీటీ రాజ్‌కుమార్, ఐసీడీఎస్ సీడీపీవో రమణి, పెదబరడ సర్పంచ్ గోపాల్,కార్యదర్శి పూర్ణచంద్రరావు,బోయిన సత్యనారాయణ, ఈవోపీఆర్‌డీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కూనవరం: పేదవాడి ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ఎంపీపీ పాయం రంగమ్మ, జెడ్పీటీసీ గుజ్జా విజయ అన్నారు. కూనవరం పీహెచ్‌సీ పరిధిలోని చూచిరేవులగూడెం సచివాలయంలో జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్ రెడ్డి ఖరీదైన కార్పొరేటు వైద్యాన్ని పేదప్రజలకు ఉచితంగా అందిస్తున్నారని తెలిపారు. ఈశిబిరాన్ని సందర్శించిన డిప్యూటీ డీఎంఅండ్ హెచ్‌వో డాక్టర్ పుల్లయ్య మాట్లాడుతూ అందరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధపెట్టాలని సూచించారు. సర్పంచ్ నిరోషా, ఎంపీడీవో ప్రేమ్‌సాగర్, వైద్యాధికారులు రమణారావు, ప్రణీత, విజ్ఞ, సునిల్ కుమార్,రాజీవ్,శ్రీనివాస మూర్తి,ఎన్.సత్యనారాయణ పాల్గొన్నారు.



వీరవరంలో మాట్లాడుతున్న ఎంపీడీవో రంగారావు

రాజవొమ్మంగి: శరభవరంలో మంగళవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. 176 మంది రోగులు చికిత్స పొందినట్టు ఎంపీడీవో ఎల్.యాదగిరీశ్వరరావు తెలిపారు. డాక్టర్ అఫ్రిన్, లిఖిత, యామిని ప్రియదర్శిని రోగులను పరీక్షించి, మందులు అందజేశారు. ఎంపీపీ గోము వెంకటలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యురాలు ఒడుగుల జ్యోతి శిబిరాన్ని ప్రారంభించారు. స్థానిక సర్పంచ్‌లు రాజ్యలక్ష్మి, జగన్నాథం, కొంగర మురళీకృష్ణ, పాల్గొన్నారు.



జగ్గంపాలెం జగనన్న సురక్ష వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న నోడల్ అధికారి వంశీ

గంగవరం : జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాలకు విశేషమైన స్పందన లభిస్తోందని, వందలాది మంది వైద్య శిబిరాలకు హాజరవుతున్నారని జేఏఎస్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ వంశీ తెలిపారు. పిడతమామిడి పీహెచ్‌సీ వైద్యాధికారి కె. సాయిరతన్ ఆధ్వర్యంలో జగ్గంపాలెం సచివాలయం ఆవరణలో మగళవారం జగనన్న ఆరోగ్య సురక్షా వైద్యశిబిరాన్ని నిర్వహించారు.ఈ శిబిరాన్ని వంశీ పరిశీలించి నిర్వహణ పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. వైద్యులు కె.శ్రీజాహ్నవి, కృష్ణ సందీప్, వి.నిహిత, భావన, సాయి రతన్‌లు 429 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. జెడ్పీటీసీ బేబీరత్నం,తహసీల్దార్ శ్రీమన్నారాయణ, ఎంపీడీవో శ్రీనివాసులు, జగ్గంపాలెం సర్పంచ్ తుర్రం లీలావతి, సూరంపాలెం ఎంపీటీసీ సభ్యురాలు పద్మావతి, ఆర్ఐ జిలానీ, మండలపరిషత్ ఏవో సిద్ధేశ్వరరావు, సచివాలయ కార్యదర్శి శ్రీలలిత, వీఆర్వో సత్యనారాయణ పాల్గొన్నారు.

ఎటపాక: కన్నాయిగూడెంలో మంగళవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరానికి విశేష స్పందన వచ్చింది. ఈ శిబిరాన్ని జెడ్పీటీసీ ఉబ్బా సుస్మిత,ఎంపీటీసీ వర్సా బాలకృష్ణ, సర్పంచ్ నాగమణి ప్రారంభించారు. సుమారు 533మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు.డాక్టర్లు మనోజ్‌కుమార్, ప్రత్యూష్,దేవినాగు,విష్ణుప్రియ,గౌతమి,పీహెచ్‌ఎన్ అరుంధతి,సీతమ్మ,శివబాబు,మణి పాల్గొన్నారు.

చింతూరు: జగనన్న సురక్ష పేదల ఆరోగ్యానికి ఎంతో రక్షని ఎస్టీ కమిషన్ సభ్యుడు చిచ్చడి మురళి అన్నారు. ముకునూరులో మంగళవారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించి, 462 మందికి వైద్య పరీక్షలు జరిపారు. ఈ కార్యక్రమంలో మురళి మాట్లాడారు. ఎంపీడీవో వెంకటరత్నం, సీడీపీవో విజయగౌరి, సర్పంచ్‌లు బీరబోయిన రత్నకుమారి, మడివి అమ్మాజీ, వెంకటలక్ష్మి, కోట్ల కృష్ణ, వైద్యులు ఉదయ్‌కుమార్, నిఖిల్, పంచాయతీ కార్యదర్శి ప్రసాదరావు పాల్గొన్నారు.

అడ్డతీగల: ప్రజారోగ్య పరిరక్షణే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను నిర్వహిస్తోందని స్థానిక ఎంపీడీవో ఎం.రంగారావు తెలిపారు. వీరవరంలో మంగళవారం జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రజల చెంతకే నిపుణులైన వైద్యులు వెళ్లి పరీక్షలు నిర్వహించడంతో పాటు మందులు ఉచితంగా అందిస్తున్నామన్నారు. డాక్టర్లు ప్రియ, శంకరయ్య, ఎ.భాస్కర్,స్పందన 426 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. వీరవరం సర్పంచ్ ఆగూరి వీరవెంకటరెడ్డి, మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ,వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.



పర్రెడలో నిర్వహించిన వైద్య శిబిరం వద్ద బారులు తీరిన గ్రామస్తులు



చూచిరేవుల గూడెంలో జగన్న ఆరోగ్య సురక్ష స్లిప్‌లు అందజేస్తున్న సిబ్బంది



కన్నాయిగూడెంలో రోగులను పరీక్షిస్తున్న వైద్యులు



కొండిబలోని జగనన్న ఆరోగ్య సురక్షను ప్రారంభిస్తున్న ఎంపీపీ శెట్టి నీలవేణి

పేదల సంక్షేమమే ధ్యేయంగా పాలన

రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి

మారేడుమిల్లి : దేశంలో మరే రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్రంలో పేదల సంక్షేమమే ధ్యేయంగా పరిపాలన కొనసాగుతోందని రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి తెలిపారు. మారేడుమిల్లి మండలం డీవీకోట, తాడేపల్లి సచివాలయాల పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ధనలక్ష్మి మంగళవారం నిర్వహించారు. 230 గడపలను ఆమె సందర్శించారు. ప్రతి గడపకు వెళ్లి సంక్షేమ పథకాల అమలు తీరు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారికి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో సమస్యల పరిష్కారం కోసం ప్రజలు ప్రజాప్రతినిధుల వద్దకు వెళ్లేవారని, నేడు ముఖ్యమంత్రి జగనన్న పాలనలో గడపగడపకు కార్యక్రమం ద్వారా ఎమ్మెల్యేలు ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలు నేరుగా తెలుసుకుంటున్నారని తెలిపారు. పార్టీలకతీతంగా అన్ని వర్గాలకు పారదర్శకంగా సంక్షేమ పథకాలు అమలు



తాడేపల్లిలో ప్రభుత్వ పథకాల బ్రోచర్ అందజేస్తున్న ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి

చేస్తున్నట్టు చెప్పారు. ఆయా గ్రామాల పరిధిలో సమస్యలను గ్రామస్తులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎంపీడీవో జయంతి, ఎంపీపీ సార్ల లలిత కుమారి, జెడ్పీటీసీ సభ్యుడు గొర్లె బాలాజీ బాబు, కో-ఆప్షన్ సభ్యుడు గురుకు ధర్మరాజు, మారేడుమిల్లి వైస్ సర్పంచ్ బొడ్డేటి వీరబాబు, మండల ఇన్‌చార్జి ప్రేమ్ కుమార్, సార్ల లింగారెడ్డి, యూత్ నాయకులు దూడ స్మిత్, విక్టర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

జీసీసీ హమాలీలను నాల్గవ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలి

అడ్డతీగల: జీసీసీ హమాలీలను నాల్గవ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని కోరుతూ అడ్డతీగలలోని జీసీసీ మండల స్టాక్ పాయింట్ ఎదుట పలువురు హమాలీలు మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. తమ సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జీసీసీ హమాలీల సంఘం అధ్యక్షుడు బి.ప్రభాకరరావు, హమాలీల సంఘం మేస్త్రీ ఎం.రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

జి.మాడుగుల: జీసీసీ హమాలీలను 4వ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధానకార్యదర్శి వంతాల పండుబాబు కోరారు. ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక జీసీసీ గోడౌన్ వద్ద జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో హమాలీల సంఘం నాయకులు సత్తిబాబు, బాబురావు, శ్రీనుబాబు, సురేష్, మోహన్, బుజ్జి, సాగర్, కిశోర్ మనీషా, త్రినిద్ తదితరులు పాల్గొన్నారు.

జి.మాడుగుల ఉపసర్పంచ్ పదవీ స్వీకారం

జి.మాడుగుల: జి.మాడుగుల పంచాయతీ ఉపసర్పంచ్‌గా సిరిగం నారాయణమ్మ పదవీస్వీకారం చేశారు. సర్పంచ్ కిముడు రాంబాబు అధ్యక్షతన మంగళవారం గ్రామ సభ నిర్వహించారు. గతంలో జరిగిన ఒప్పందం మేరకు రెండున్నర సంవత్సరాల పదవీకాలం పూర్తయిన గబ్బాడి నాగమణితో ఉపసర్పంచ్ స్థానానికి రాజీనామా చేయించి, కొత్త ఉపసర్పంచ్ సిరిగం నారాయణమ్మ పదవీ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. నాగమణిని ఘనంగా సన్మానించారు. అనంతరం పంచాయతీ అభివృద్ధిపై చర్చించారు.

ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ-1,2 సభ్యులు మత్స్యరాస విజయకుమారి,కొర్రా ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి



ప్రశంసా పత్రాలు అందుకున్న విద్యార్థినులతో కళాశాల సిబ్బంది

అరకులోయ రూరల్: విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సీహెచ్ రామకృష్ణ తెలిపారు. పాడేరులో ఇటీవల నిర్వహించిన జిల్లా స్థాయి యువజనోత్సవాల్లో స్థానిక ప్రభుత్వ డిగ్రీకళాశాల విద్యార్థినులు జానపద నృత్యం విభాగంలో తృతీయ స్థానం గెలుపొందారు. మంగళవారం ఇక్కడ జరి గిన కార్యక్రమంలో విజేతలను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరెన్నో విజయలు సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ బాలుర డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ భరత్‌కుమార్ నాయక్, వైస్‌ప్రిన్సిపాల్ చలపతి రావు, అధ్యాపకులు రామరాజు,నాగబాబు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతపై అవగాహన అవసరం

చింతపల్లి: పరిసరాల పరిశుభ్రతపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని ఏకలవ్య పాఠశాల ప్రిన్సిపాల్ అన్నామణి అన్నారు. పాఠశాలలో గత నెల 24న ప్రారంభమైన స్వచ్ఛతా పక్వాడా కార్యక్రమాలు మంగళవారంతో ముగిశాయి. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు పలు కృత్యాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పరిశుభ్రత ప్రాధాన్యతను వివరించారు.



చింతపల్లి ఏకలవ్య పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఉపాధ్యాయులు

వినికిడి యంత్రం అందజేత



లోవరాజుకు వినికిడి యంత్రాన్ని అందజేస్తున్న శివప్రసాద్

కొయ్యూరు: అడ్డతీగల మండలం గొంతువానిపాలెంకు చెందిన లోవరాజుకు నేనుసైతం చారిటబుల్ సంస్థ వ్యవస్థాపకుడు కె.శివప్రసాద్ రూ.22 వేల విలువ చేసే వినికిడియంత్రాన్ని మంగళవారం అందజేశారు. లోవరాజు పరిస్థితిని ఎంపీ మాధవి.. శివప్రసాద్‌కు తెలపడంతో ఆయన మంగళవారం యంత్రాన్ని అందజేశారు. ఎంపీ దంపతులకు లోవరాజు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సంస్థకు చెందిన పృథ్వీరాజ్ పాల్గొన్నారు.

పీహెచ్‌ఎన్ మృతికి సంతాపం



లలితకుమారి (ఫైల్)

సాక్షి,పాడేరు: మినుములూరు పీహెచ్‌సీలో పీహెచ్‌ఎన్‌గా పనిచేస్తున్న సి.ఎస్.లలితకుమారి(58) సోమవారం రాత్రి గుండెపోటుతో మృతిచెందారు. ఆదివారం పీహెచ్‌సీలో విధులు ముగించుకుని చోడవరంలోని తన కుమార్తె ఇంటికి వెళ్లారు. సోమవారం రాత్రి 11గంటల సమయంలో లలితకుమారికి గుండెపోటు వచ్చింది. కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తీసుకువెళ్లినా ఫలితం లేకపోయింది. లలితకుమారి మృతదేహాన్ని హుకుంపేటలోని ఆమె నివాసానికి మంగళవారం తీసుకొచ్చారు. వైద్యులు,వైద్య ఉద్యోగులు ఆమె భౌతిక కాయాన్ని సందర్శించి ఘనంగా నివాళులర్పించారు. డీఎంహెచ్‌వో డాక్టర్ జమాల్‌బాషా,జిల్లా టీబీ కంట్రోల్ అధికారి డాక్టర్ విశ్వేశ్వరనాయుడు,కేజేపురం వైద్యులు కిముడు లీలాప్రసాద్, లకే శివప్రసాద్‌పాత్రుడులు విచారం వ్యక్తం చేశారు.మినుములూరు పీహెచ్‌సీ వైద్యుడు ప్రవీణ్‌కుమార్,వైద్య ఉద్యోగులు లలితకుమారి భౌతికకాయానికి హుకుంపేట శ్మశాన వాటికలో అంత్యక్రియలు జరిపారు.

సమస్యల పరిష్కారానికే గ్రామసభలు


గూడెంకొత్తవీధి: ప్రజల సమస్యలు తెలుసుకుని, వాటిని పరిష్కరించేందుకే గ్రామసభలు నిర్వహిస్తున్నట్టు దామనాపల్లి సర్పంచ్ కె.రామకృష్ణ తెలిపారు. దామనాపల్లి సచివాలయంలో మంగళవారం నిర్వహించిన గ్రామసభలో ఆయన మాట్లాడారు. పంచాయతీకి వచ్చిన నిధులు, ఖర్చుల వివరాలు తెలిపారు. ఈ సభలో పంచాయతీ కార్యదర్శి కల్యాణ కృష్ణ,పాత్రుడు,డిజిటల్ సహాయకులు శేఖర్,మహిళా పోలీసు భారతీ,యుగంధర్, సర్వేయర్ బుజ్జిబాబు, పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సర్పంచ్ రామకృష్ణ

సీసీ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభం

రాజవొమ్మంగి: మండలంలోని లబ్బర్తి రోడ్డు నుంచి డి. మల్లవరానికి వెళ్లే 2 కిలోమీటర్ల సీసీ రోడ్డు నిర్మాణ పనులను మంగళవారం సర్పంచ్ ఆగూరి శుభలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యురాలు ఒడుగుల జ్యోతి ప్రారంభించారు. ఈ రహదారి నిర్మాణానికి రూ. 5లక్షల నిధులు మంజూరైనట్టు జ్యోతి తెలిపారు. ఎంపీటీసీ నిర్మలాదేవి తదితరులు పాల్గొన్నారు.మండలంలోని కొండపల్లి గ్రామానికి రూ.8 లక్షలతో మంజూరైన మూడు సీసీరోడ్ల పనులను స్థానిక ఎంపీపీ గోము వెంకటలక్ష్మి ప్రారంభించారు. సర్పంచ్ కుంజం జగన్నాథం, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యదర్శి దాట్ల వెంకటేష్‌రాజు పాల్గొన్నారు.



డి. మల్లవరంలో రోడ్డు పనులను ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు

కేంద్ర ప్రభుత్వ విధానాలపై నిరసన

అరకులోయ రూరల్: కేంద్రప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా స్థానిక గిరిజన సహకార సంస్థ సోప్ యూనిట్‌లో సీఐటీయూ నాయకులు మంగళవారం నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు భగత్‌రాం నాయకులు సింహాద్రి,రాంచందర్,పద్మ, కమండ్ తదితరులు పాల్గొన్నారు.

వై.రామవరం: కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా మండలంలోని పనసలపాలెంలో సీఐటీయూ కేంద్రకమిటీ పిలుపు మేరకు మంగళవారం బ్లాక్‌డే నిర్వహించారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు కంభం శాంతిరాజు, ఆదివాసీ, గిరిజన సంఘాల మండల నాయకులు గడుతూరి మల్లికార్జునరావు, సీఐటీయూ ,ఆశావర్కర్ల నేతలు కె.వీరలక్ష్మి, జె.నూకారత్నం, పి.పండమ్మ, యోస్, గంగాదేవి, తదితరులు పాల్గొన్నారు.

ఆశ్రమ పాఠశాలలో నా మట్టి- నాదేశం

కొయ్యూరు: నెహ్రూ యువకేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో నా మట్టి-నాదేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. నెహ్రూ యువకేంద్రం వలంటీర్ లింగమూర్తి, ఉపాధ్యాయులు రాంబాబు,అప్పలకొండ తదితరులు పాల్గొన్నారు.

సాక్షి
మీరు సాక్షి చందాదారులుగా చేరదలుచుకున్నారా!
లేదా మీకు పేపరు అందటంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయా!
సంప్రదించవలసిన నెంబరు
9676392974, 9390991099

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
పాడేరు డివిజన్:
9010973030, 9010234557
Office mail : sakshiadvtvsp@gmail.com